మోహిని!


ఆ పేరు గుర్తుకు రావడంతోనే దివాకరంకి తనువులోని అణువణువునా తియ్యని బాధ మొదలయిం ది. ఆ రూపాన్ని చూడలేకపోతున్నా నే అని కళ్లు వ్యధ పడుతుంటే, ఆమెను కౌగిట బంధించలేకపో తున్నానే అని బాహువులు మదన పడుతున్నాయి. ఆమె ఎత్తయిన ఎద స్పర్శ కోసం ఛాతీ అలమటించి పోతుంటే, ఆ అధరాల లోని తియ్య దనం జుర్రుకోవడం కోసం పెదవు లు పరితపించి పోతున్నాయి. అంతలా ఆమెతో ఆ అనుభవం కోసం తన దేహం తపస్సు చేస్తున్నట్టే వుంది.

''మోహిని'' అతడు ఈసారి గొణిగినట్టుగా పలికాడు. గత రెండు నెలలుగా చేసిన తపస్సు నేడు ఫలించి నేటి రాత్రికి ఆ దేవత దర్శనం కాబోతున్నందుకు అతడికి మహదానందంగా వుంది. అతడి పెదవులమీద వలదు వలదన్నా చిరునవ్వు ఉదయించింది.
''మోహిని...మోహిని.''

క్షీరసాగర మధన సమయంలో ప్రభవించిన

# మోహిని

## -అడపా చిరంజీవి




అమృతాన్ని రాక్షసులకు అందకుండా చేసేందుకు శ్రీమహావిష్ణువే మోహిని అవతారం ధరించాడట. ఆ జగన్మోహిని రూపాన్ని చూసి హరుడే మోహితుడై వెంటపడ్డాడట.

ఈ మోహినిని కూడా 'దర్గాపేట'లోని మగవారంతా జగన్మోహిని అని ముద్దుగా పిలుచుకుంటున్నారు. రూపంలో ఆ జగన్మోహినితో పోటీ పడగలదట ఈ మోహిని. తేడా ఒక్కటే..ఆ జగన్మోహిని తనకి ఇష్టమైన దేవతలకు మాత్రమే అమృతాన్ని అందించింది. కానీ ఈనాటి ఈ జగన్మోహిని ఇష్టులు, అయిష్టులు అనే తేడా లేకుండా అందరికీ అమృతాన్ని పంచుతోంది. ఈమెకు అందరూ సమానులే-కోరిన ధనం ఇస్తే.


మోహిని దర్గాపేటకు మకాం మార్చి రెండునెలలే అయివుంటుంది. ఈ రెండు నెలలలోనే పాతికవేల గడపలున్న ఆ పట్టణంలోని కుర్రకారుకే కాదు ముసలికారుకి కూడా మోహిని పేరు, రూప లావణ్యాలు, ప్రతిభ తెలిసిపోయాయి. వెయ్యి రూపాయలు సంపాదించుకుని ఓ రాత్రి ఆమెతో గడిపి స్వర్గసుఖాల్ని దక్కించుకోవాలని ప్రయత్నించి

## అడల్ట్స్ ఓన్లీ!



నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!

సఫలీకృతులయినవారు తమ అద్భుత అనుభవాన్ని ఇతరులకు చెప్పేవారు. అలా చెబుతున్నప్పుడు వారి కళ్లల్లో మెరుపులు..ఓహ్..ఏం చెప్పాలి? ధన లేమితో అంత అద్భుత ఆనందానికి దూరమవుతున్నం దుకు తమని తాము తిట్టుకుంటూ కనీసం ఆమె సమ్మోహన రూపం దర్శించగలిగితే బాగుణ్ణనుకునేవారు మిగిలిన నష్ట జాతకులు. దివాకరంకి నేడు మోహినిని అంతలా తలచుకోవడానికి ఓ కారణముంది. అతడికో వెయ్యి రూపాయలు దొరికాయి మరి . అదీ సంగతి!




★★★

ఊరి చివరన వుంది రెండంతస్తుల ఆ బిల్డింగ్. మనిషి ఎప్పుడోకప్పుడు స్మశానం చేరుకోక తప్పదన్నది నిజం. కానీ మనిషికి ఆ స్మశానంకేసి చూడాలంటే భయం. కనుచీకటిపడి కోరికల కొలిమి రాజుకున్నప్పుడు చల్లార్చుకోవడానికి వేశ్య కావాలన్నది వాస్తవం. కానీ పగటిపూట ఆమెకేసి చూడాలంటే మాత్రం భయం. మనిషి అతి గొప్ప అవసరాలకు ఉపయోగపడుతూ కూడా అదే మనిషి సృష్టించుకున్న సామాజిక భయం కారణంగా కొన్ని ఊరి బయటనే వుండిపోతాయి.

ఆ బిల్డింగ్‌ని సమీపిస్తుంటే దివాకరం గుండె వేగం మరింత పెరిగింది. వాస్తవానికి అతడు ముందెన్నడూ అలాంటి తప్పు చేయాలని ప్రయత్నించలేదు. అయితే మోహిని గురించి అందరూ చెబుతుంటే ఆమెను కనీసం చూడాలన్న కోరిక కాస్తా అనుభవంగా మార్చుకోవాలన్న ఆశగా మారింది.

అతడు గేటు తీస్తుంటే కిర్రుమనే చప్పుడయింది. నిశ్శబ్ద వాతావరణంలో ఆ శబ్దం ప్రతిధ్వనించినట్టనిపించింది.

హాలులో లైటు వెలిగింది. అతడు వరండాలోకి వెళ్లేసరికి తలుపు తెరుచుకుంది. అతడికాక్షణం ఆకాశంకేసి చూడాలనిపించింది. ఎందుకంటే తన ఎదురుగా చంద్రబింబం కనిపిస్తుంది. ఆకాశంలోని చంద్రబింబం నేలకు జారి తన ఎదురుగా నిలిచిందేమోనన్న భ్రాంతి.

''లోపలికి రండి'' ముత్యాలు రాలిపడిన సవ్వడి.

అతడు లోపలికి అడుగేసాడు. అప్పుడు కనిపించిందామె ఆకారం పూర్తిగా! జనం అనుకుంటున్నదాంట్లో అణుమాత్రం అతిశయోక్తిలేదు. ఆమె నిజంగానే జగన్మోహిని. అతడు అలాగే రెప్పవాల్చకుండా ఆమెను చూస్తుండిపోయాడు.

ఆమె ఎంత తెల్లగా వుందంటే గట్టిగా పట్టుకుంటే కందిపోతుందేమోనన్న భయమేసింది. నీలాల ఆ కురులను చూస్తుంటే అతడికి కలిగిన భావం ఒక్కటే-ఆ కురులను పాన్పుగా చేసుకోవచ్చేమో! దేవుడు సృష్టించిన అద్భుతం ఆమె! పాల కడలిలోని మృదుత్వమంతా ముద్దచేసి మోహిని జగన్మోహన రూపానికి బ్రహ్మదేవుడు జీవం పోశాడేమో!

తనకేసి కళ్లింతలు చేసుకుని చూస్తుంటే ఆమె మోహనంగా నవ్వింది ''ఏమిటలా చూస్తున్నారు?''

దివాకరంకి ఈ లోకంలోకి రావాలనిపించలేదు. జవాబు చెప్పలేదు.

ఆమె అతడి చేయి పట్టుకుని కుదుపుతూ ''ఏమండోయ్ మాస్టారు! ఈ ఇంట్లోకి అడుగుపెట్టడంతోనే మీరు మరేదో లోకంలోకి వెళ్లిపోయినట్టున్నారు'' అంది.

అప్పుడొచ్చాడు ఈ లోకంలోకి. పట్టుకున్న ఆమె చేతి నుంచి వెయ్యివోల్టుల విద్యుత్ తన శరీరంలోకి ప్రవహిస్తున్నట్టుగా సన్నగా వణికిపోయాడు. అలా వణికిపోతూనే జవాబు చెప్పాడు ''ఈ ఇంట్లోకి అడుగుపెట్టడంతోనే కాదు..నిన్ను చూడ డంతోనే నేను సర్వం మరచిపోయాను''

ఆమె అతడిని వదిలేసింది. విద్యుత్ ప్రవాహం ఆగిపోయింది.

''నాలో ఏముంది?''

''అత్యద్భుత సౌందర్యరాశివి నువ్వు''

ఆమె ఎందుకో తల దించుకుంది. పెద్దగా నిట్టూర్చడం గమనించాడు అతడు. ఆమె నిట్టూర్పు వదిలితే ఎత్తయిన ఎద సంపద లోకాన్ని ధిక్కరిస్తున్నట్టు మరింత ఎత్తుకి పొంగి అతడి చూపులు ఆ చోటే నిలిచేలా చేసింది.

మోహిని తల పైకెత్తింది. ''ఈ సౌందర్యానికి ఓ రేటు వుంది. వెయ్యి రూపాయలు.''

''తెచ్చాను'' అతడు జేబులోనుండి నోట్లు తీసి ఆమెకు అందించాడు. ఆ నోట్లు అందుకుని ''రండి'' అంటూ దారి తీసింది లోపలికి.

విశాలమైన హాలు దాటితే మరింత విశాలంగా కనిపిస్తున్న బెడ్‌రూం. ఆమె ఆ బెడ్‌రూమ్ చూపించి నవ్వుతూ చెప్పింది ''ఇదిగో..ఇదే ఈ రాత్రికి మనం విహరించబోయే మన్మథ సామ్రాజ్యం'' ఆమె అతడి వెనుకగా జరిగి నడుం చుట్టూ చేతులువేసి భుజంమీద తల వాల్చింది. వెన్నముద్దలోని మెత్తదనం, వజ్రంలోని కరుకుదనం కలగలిసిపోయి తన వీపును రాపాడిస్తున్నట్టుగా ఫీలయ్యాడు అతడు. ఆమె అతడి చెవిని చిన్నగా కొరికి ఆ తరువాత గొణిగినట్టుగా పలికింది ''స్నానం చేస్తారా?''

''లేదు. నేను చేసే వచ్చాను''

''పోనీ నేను చేస్తుంటే చూస్తారా?''

అతడికి ఒక్కసారిగా గుండె ఆగినట్టనిపించింది. శరీరంలోని రక్తమంతా రెట్టింపు వేగంతో వడివడిగా పరిగెడుతున్నట్టుంది. గుండె ఆగితే రక్తం మరింత వేగంగా ప్రవహించడం ఎంత అసంబద్ధత. కానీ అది పచ్చి నిజం.

''నువ్వింకా స్నానం చేయలేదా?''

''సాయంత్రం చేస్తాను. కానీ సింహాసనం అధిరోహించే ముందు స్నానం చేస్తే చాలా ఫ్రెష్‌గా వుంటుంది. అలాంటి తాజాదనంలోంచి ఉత్సాహం పుట్టుకొస్తుంది. ఉత్సాహంతో చేసేపని ఏదయినా మనసులో చెరగని ముద్ర వేస్తుంది''

ఆమె పలుకులలో అనుభవం మాత్రమేకాదు, మరికాస్త జ్ఞానమూ కనిపిస్తుంది. అందుకే అతడు నడుము చుట్టూ చేతులు వదులుచేసి ఆమెకు అభిముఖంగా తిరిగి అడిగాడు. ''ఎంతవరకు చదువుకున్నావు?''

మోహిని చిన్నగా నవ్వింది. ''శృంగార సామ్రాజ్యాన్ని సమర్థవంతంగా పరిపాలించడానికి కావలసినంతవరకూ!''

ఆమెకు తన గురించి పూర్తిగా తెలియజేయడం ఇష్టంలేదని అతడికి అర్థమయింది.

## A జోక్స్

### సంగతి

''నిన్ను ఎంతోమంది ప్రేమించారని చెప్పావు. మరి వాళ్లలో ఎవరినీ పెళ్లి చేసుకోకుండా నన్నే ఎందుకు చేస్కోవాలనుకొంటున్నావు?'' ప్రేయురాలిని అడిగాడు ప్రియుడు.

''అందరూ నన్ను సెక్స్‌పరంగా వాడుకున్నవారేగానీ, నీలాగా ముందుకొచ్చి పెళ్లి చేసుకోబోయే వారేరీ?'' నోరుజారిందా ప్రేయురాలు.

-తిరుమలరాజు రఘువర్మ (దేవుపల్లి)

### తియ్యనా..?

''కాలేజ్ కేంపస్‌లో అబ్బాయిలంతా చేరి- ఓముద్దుగుమ్మను ఆటపట్టిస్తున్నారు.

''అబ్బా..ఏం చెప్పులురా..హైహీల్స్ లావున్నాయి..''

''ఏం తియ్యమంటావా?'' కోపంగా సమాధానమిచ్చి మూతి ముడుచుకుని నిలబడింది ముద్దుగుమ్మ.

''అబ్బా..ఏం డ్రస్సురా..భలే కలర్..ఐ లైకిట్..''

''ఏం తియ్యమంటావా..?'' యథాలాపంగా అనేసి నాలుక కరుచుకుంది ముద్దుగుమ్మ.


-తిప్పన వెంకటేశ్వరరావు (ధర్మవరం)

అందుకే మరిక రెట్టించలేదు.

''మరి స్నానాలగది?''

ఆమె అతడిని అలాగే పట్టుకుని పడకగదికి ఆనుకుని వున్న స్నానాల గదిలోకి నడిపించింది.

దివాకరంకి ఇంకా పెళ్లికాలేదు. ఈ మధ్యనే ఒక కంపెనీలో ఉద్యోగం వచ్చింది. పెళ్లికి ముందు తప్పు చేయకూడదన్న నిర్ణయంతో అతడు ఇంతవరకూ అలాంటి అనుభవం కోసం వెంపర్లాడలేదు. కానీ మోహిని గురించి విన్నాక ఒక్కసారి.. ఒక్కసారి ఆ అనుభవం పొందాలనిపించింది. స్త్రీ స్పర్శే తెలియని అతడికి ఆమె విశృంఖలత విస్మయానందాలను కలుగచేస్తోంది. అతడు ఆమెవైపే కళ్లప్పగించి చూస్తుండిపోయాడు.




మోహిని షవర్‌కింద నిలబడింది. షవర్ నుండి జారే నీళ్లు తలమీద పడి ఆమెలోని అణువణువూ ఆప్యాయంగా స్పృశించి వదలలేక వదులుతున్నట్లు నేలకు జారుతున్నాయి. తడిసి ఒంటికి అతుక్కుపోయిన బట్టలు ఆమె వంపుసొంపులను మరింత బహిర్గత పరుస్తున్నాయి.

అతడు అప్పటివరకూ బాత్రూమ్ తలుపుకు భుజం ఆన్చి నిలబడి అటే చూస్తున్నాడు. ఏ అజ్ఞాతశక్తో నరాలన్నీ పట్టి లాగుతున్న అనుభూతి కలుగుతోంది. అలా నిలబడడం అతడికి చాలా కష్టమనిపించింది. మునుల నిగ్రహ శక్తిని పరీక్షించేందుకు మహేంద్రుడు దేవకాంతలను పంపడంలో ఆశ్చర్యమేముంది?

ఆమె అప్పుడే అతడివైపు చూసి చిలిపిగా నవ్వింది. అతడు పట్టుకోసం తలుపును గట్టిగా పట్టుకున్నాడు. ఆమె రెండు చేతులు చాచి ఆహ్వానిస్తున్నట్టు కళ్లతో సైగ చేసింది.

ఆ పిలుపు కోసమే ఎదురు చూస్తున్నాడో, నిగ్రహించుకోవాలని ప్రయత్నిస్తున్నాడో తెలియదు. ఇక ఆగలేకపోయాడు. ఒక్క అంగలో ఆమెను చేరుకుని సుడిగాలిలా చుట్టేసాడు. రెండు చేతులు నడుమును చుట్టి తనకు దగ్గరగా లాక్కుంటే, పెదవులు ఆమె అణువంతా ముద్దుల వర్షమే కురిపించసాగాయి. ఆ క్షణం సృష్టి, స్థితి, లయల గురించిన స్పృహేలేదు. ఈ లోకంలో తామిరువురే. కాలం ఎప్పుడో స్తంభించిపోయింది. ఈ క్షణం శాశ్వతం.

అతడిక ఆగలేనట్టు ఆమెను అలాగే బెడ్‌రూమ్‌వైపు నడిపించబోతుంటే ఆమె అతడి చెవిలో మెల్లగా గొణిగింది. ''కాదేది కవితకనర్హం.''

దివాకరంకి అర్థంకాలేదు. అర్థం చేసుకునేందుకు ప్రయత్నించలేదు. సుఖాన్వేషణలో మునిగి ఆ మత్తులో గమ్మత్తుగా తేలిపోతున్న అతడికి తన మెదడును కష్టపెట్టడం ఇష్టం లేదు ''అంటే?'' అడిగాడు.

''పిచ్చిమొద్దూ!'' ఆమె అతడి మెడమీద ముద్దుగా దంతక్షతాలు సృష్టించింది. ''నన్ను ఇలాగే బెడ్‌రూమ్‌లోకి తీసుకువెళ్లాలని ఎందుకు ప్రయత్నిస్తావు? కాదేది కవిత కనర్హం. చోటుకానిదేది సుమశర రసావిష్కరణకు!''

అతడికి అర్థమయింది. ఆమాత్రం తోచనందుకు అతడు సిగ్గుపడ్డాడు. అతడి సిగ్గు గమనించినట్టే ఆమె ''టేకిట్ ఈజీ. డోంట్ వేస్ట్ టైమ్'' అంది నవ్వుతూ. అతడిక అరసెకను కూడా వృథాపరచలేదు. తనను సిగ్గుపడేలా చేసిన ఆమెను సిగ్గుపడేలా ఎందుకు చేయకూడదనుకున్నాడో ఏమో ఆ ప్రయత్నంలో తలమునకలయ్యాడు. ఆ ప్రయత్నంలో సఫలీకృతుడై ముడుచుకుపోతున్న ఆమెను చూసి గర్వంగా నవ్వాడు.

''నన్ను పసిపాపలా మారుస్తావా? చూడు నిన్నేం చేస్తానో'' అంటూ ఆమె అతడి మీదకి పాకింది. ఆమె కూడా విజయం సాధించింది. ఒకరినొకరు చూసుకుని సిగ్గుతో నవ్వుకున్నారు.

సిగ్గులోంచి పుట్టుకొచ్చే ఆవేశం ఆ చోట అనుభవంగా రూపుదిద్దుకుంది. షవర్ వారిద్దరినీ అభిషేకిస్తున్నట్టు చిరుజల్లులు కురిపిస్తూనే వుంది.

పది నిముషాల తరువాత అతడు ఆమెను అలాగే రెండు చేతుల మధ్య పసిపాపను తీసుకొచ్చినట్టుగా తీసుకువచ్చి బెడ్‌మీద వుంచాడు.

ఈసారి కొద్ది నిముషాలు తన జీవితకాలం గుర్తుండిపోయే మరచిపోలేని అనుభూతిగా మనసులో మిగిలిపోయాయని అతడికి అర్థగంట తరువాత అర్థమయింది.

ప్రతి మనిషిలోనూ ఇద్దరు వ్యక్తులుంటారు. ఒకడు ఆవేశపరుడైతే, మరొకడు ఆలోచనాపరుడు. ఒక్కోవేళ ఒక్కొక్కరిది పైచెయ్యి. ఆవేశపరుడు రాక్షసుడు, ఆలోచనాపరుడు మంచివాడు. అతడు తప్పుచేస్తే తీరికగా విచారిస్తాడు. దీన్నే పశ్చాత్తాపం అంటారేమో!

దివాకరం ఆవేశం చల్లారాక పశ్చాత్తాపపడడంలేదుగానీ ఆమెవైపు సాలోచనగా చూడసాగాడు.

అతడి చూపులు గమనించిన ఆమె చిరునవ్వుతో ''ఏంటలా చూస్తున్నావు?'' అడిగింది. ఆమె మనసు నొప్పించడం ఇష్టం లేనట్లు అతడు ''ఏమీలేదు'' అంటూ తలాడించాడు.

మోహిని ఒప్పుకోలేదు. ''తనువులోని రహస్యాలను తెలుసుకున్నవాళ్లం. మనసులో రహస్యాలెందుకు?'' అతడి ఛాతీమీద తల ఆన్చి కళ్లలో కళ్లు కలిపింది.

ఇక తప్పదన్నట్టు అతడు అన్నాడు ''ఇంత గొప్ప అందాన్ని చూస్తే ఆనందంగా వుంది మోహినీ. కానీ ఆ 'అందం'కి ఓ 'వెల' వుందనుకుంటే బాధగా వుంది. ఆ అందం చేస్తున్న విశృంఖలత చూస్తుంటే కవులు వ్రాసే అందం మీద గౌరవం పోయింది. అత్యద్భుత సౌందర్యాన్ని సొంతం చేసుకోవడం ఇంత సులభమా! అనిపిస్తుంది.''


# మీ తల ఒక రాతిబండ కాదుకదా!

అన్ని కెమికల్ షాంపూలు
మీ తలకు పట్టిస్తే ఎలా?




మృదువైన మీ చర్మాన్ని, శిరోజాలని కెమికల్స్‌తో బాధించకండి.
షాంపూలయినా, సాధారణ హెర్బల్ పౌడర్‌లయినా ఒకటే. అందుకే మీ శిరోజాలకు, చర్మ సంరక్షణకు కావాలి, సహజ వనమూలికల సద్గుణ సమ్మేళనం - ధరణి
ఇందులో వుంది శ్రేష్ఠమైన సపిండస్ ట్రిఫోలియాటస్.

# ధరణి

• హెర్బల్ పౌడర్ • ఆర్గానిక్ పౌడర్

Mktg. Office : Dharani Forestry & Orchards Limited.
Hyderabad - 500 014. A.P. Ph: 040-7534121 Fax : 040-7530693


PROGRES

First Time in India FARM TO HOME Eco-Friendly Herbal Powder

ఆమె తనువులోని ప్రతి వంపూ, ఎత్తుపల్లాలు, తనను తాకి వుండడంతో ఆమె ఉలిక్కిపడడం అతడికి స్పష్టంగా తెలిసింది. రెపరెపలాడిన ఆ కన్నుల వెనుక భావమేమిటో అతడికి కొద్దిక్షణాలు అర్థంకాలేదు. తను మాట జారానేమో అనిపించింది. ''సారీ'' అచ్ఛాదనలేని ఆమె నడుము చుట్టూ చేతులు వేసి మరింత దగ్గరకు తీసుకుంటూ అన్నాడు అతడు.

చాలాసేపటి తరువాత ఆమె తలాడిస్తూ ''అంటే..నేను వ్యభచరించడం మీకు నచ్చడంలేదా?''

''వదిలేసేయ్'' అతడు ఆమె మెడ వంపులో తల వాల్చుకోబోయాడు. ఆమె కాస్త దూరంగా జరిగింది.




''చెప్పండి. ఎదుటి వ్యక్తి మనసులోని అభిప్రాయాలు తెలుసుకోవడంలో తప్పేంలేదు. అందులోనూ నన్నిలా ఇంతకుముందు ఎవ్వరూ ప్రశ్నించలేదు.''

ఓ మధుర రాత్రి తన అనవసర ప్రేలాపనతో ఊహించని మలుపు తిరుగుతున్నట్లనిపించింది. అతడు తనను తాను తిట్టుకున్నాడు. ఆ తరువాత మనసులోని మాటలు దాచుకోకుండా చెప్పాడు.

''మోహినీ! నిజం చెప్పాలంటే నాకు వ్యభిచారమంటేనే అసహ్యం. విధి వంచితులై కొందరి చేతులలో బందీలై కొన్ని సందర్భాల్లో ఈ వృత్తిని అయిష్టంగా చేపట్టి బలవంతం మీద చేస్తున్న అభాగినులపై నేను జాలిపడతాను. కానీ రెండంతస్తుల మేడలో వుంటూ వయసు వేడితోనో, డబ్బు వేడితోనో ఈ వృత్తిలోకి దిగజారిన వారిని నేను చీత్కరించుకుంటాను. మరి అసహ్యించుకునే దానికోసం ఎందుకొచ్చావని అడక్కు. ఇది వయసు వేడి. ఆ అనుభవం మీదున్న కోరిక. విశ్వామిత్రుడు లాంటి మహా మహా మునులే తప్పించుకోలేకపోయిన ఆకర్షణ.''

మోహిని నవ్వింది. పైకి లేచి పడకమీదనే మోకాళ్లమీద కూర్చుని పడీ పడీ నవ్వసాగింది.

ఆ సమయంలో ఆమె అనాచ్ఛాదిత. ఆమె నవ్వుకు ఎద పొంగులు అదోలా కదులుతున్నాయి. వంపుసొంపులన్నీ నగ్నంగా దర్శనమిస్తున్నాయి. అయినా అతడికి ఆమె మీద ఆ క్షణం కోరిక జనించలేదు. కోరిక ఉత్తుంగ తరంగమై ఎగసి పడేదే ఒకింతసేపే. ఆవేశం చల్లారాక జగన్మోహనాకారమయిన కోరికను రగిలేలా చేయజాలదు.

అతడప్పుడు ఆమె నవ్వుకేసి చిత్రంగా చూడసాగాడు. ఆమె చాలాసేపటి తరువాత నవ్వుని ఆపి అంది.

''వ్యభిచారమంటే మీకు అసహ్యమా? భలేవారే! నాకు..నాకు కూడా సంవత్సరం క్రితం వరకూ ఈ వృత్తిలోని జనాన్ని చూస్తే కంపరంగా అనిపించేది. వాళ్లు తమ శరీరంలోని రహస్యాలను ఇతరుల ముందు ఎలా ప్రదర్శించగలరా అని ఆశ్చర్యపోయేదాన్ని. ఈ వృత్తిలోకి వచ్చాకే నాకు అర్థమయింది. అలా ప్రదర్శించ కపోతే వృత్తి ధర్మానికి అన్యాయం చేసినట్టేనని!''



## మంచి రోజులు!

'అమ్మాయి కాపురం' ద్వారా తెలుగు రంగానికి పరిచయం అయిన మహేశ్వరికి 'గులాబి' చిత్రం అనేక అవకాశాల్ని తీసుకొచ్చి పెట్టింది. అయితే ఆ తర్వాత వచ్చిన దాదాపు అన్ని సినిమాలు పరాజయం కావడంతో మహేశ్వరి కెరీర్‌కి బ్రేక్ పడినట్లయింది. సర్జరీ ద్వారా ముఖకవళికల్లో కొన్ని మార్పులు చేసుకున్నాక నటించిన 'పెళ్లి' చిత్రం విజయం సాధించడంతో మహేశ్వరికి ఎంతో ఉత్సాహంగా వుంది. 'పెళ్లి' చిత్రం అన్ని తరహాల ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడంతో మహేశ్వరి ఇప్పుడు తన చిత్రాల ఎన్నికలో చాలా జాగ్రత్తగా వుండాల్సిన అవసరం వుంది. ఆమె నటిస్తున్న 'నవ్వులాట' ప్రస్తుతం చిత్రీకరణలో వుంది. మహేశ్వరికి మంచి రోజులొచ్చినట్టుగానే కనిపిస్తోంది. ఆల్‌ది బెస్ట్!

-జె.

అతడీసారి కాస్త అయోమయంగానే అడిగాడు.

''అయితే నువ్వీ వృత్తిలోకి అయిష్టం గానే వచ్చావా?''

''వ్యభిచారులంటే చులకనగా భావించే చాలామందికి తెలియకపోవచ్చు. ఈ వృత్తిలో వుండేవారిలో చాలామంది విధిలేని పరిస్థితిల్లోనే ఇలా నాలా గడుపుతున్నారు. మగాళ్లు మాత్రం అలాంటి అందాలను అనుభవిస్తూనే, వారిని అసహ్యించుకుంటున్నారు.''

''అసలు ఈ వృత్తిలోకి ఎందుకొచ్చావ్?''

కొందరిని చూస్తే ఎంతో ఆప్యాయత కలుగుతుంది. వారిముందు మనసు విప్పి మాట్లాడాలనిపిస్తుంది. ఆమె పడక దిగి బట్టలు వేసుకుంది. అతడికి బట్టలు అందిస్తూ చెప్పింది ''నాతో రండి.''

అతడు మౌనంగా బట్టలు వేసుకుని ఆమెను అనుసరించాడు.

ఇద్దరూ మెట్లెక్కారు.

రెండో అంతస్థులోని ఇంటి తలుపు నెమ్మదిగా నెట్టిందామె.

అటుచూసిన దివాకరం కళ్లు పెద్దవయ్యాయి. విశాలమైన హాలులోని పెద్ద బెడ్‌మీద నిద్రపోతున్న ముప్పయి ఐదేళ్ల ఆ వ్యక్తిని చూస్తూ అడిగాడు ''ఎవరు?..ఎవరా వ్యక్తి?''

''నా భర్త!''

అతడికి నోట మాట రాలేదు. ఆమె మాత్రం అటువైపే చూస్తూ చెప్పదలుచుకున్నది చెప్పింది. ''నాకూ ఒకప్పుడు వ్యభిచారమంటే అసహ్యం. ఆయనకు మాత్రం అదే వ్యాపకం. 'ఇంట రంభల వంటి ఇంతులుండ సానికొంపల చేరు' అన్న నాటకంలోని పాత్రలా నా భర్త వ్యభిచార కొంపలకు తిరిగేవాడు. అలా ఓ వ్యభిచార గృహంలో సుఖాన్ని వెతుక్కుంటున్నప్పుడు పోలీసులు వస్తున్నారని తెలిసి వారికి దొరక్కుండా రెండో అంతస్థులోని ఆ గదినుండి పైప్‌లైన్ పట్టుకుని జారాలనే ప్రయత్నంలో పట్టుతప్పి నేలకు జారి వెన్నుపూస విరగ్గొట్టుకుని, లేచి నిలబడలేని స్థితిలో పడిపోయి, కుటుంబాన్ని నడిరోడ్డుపాలు చేసాడు. అలాంటివాడిని నేను వదిలేసి వెళ్లిపోవచ్చు. కానీ ఎంతయినా అతడు నా భర్త. నేను వదిలేస్తే దిక్కులేని చావు చస్తాడు. కానీ బ్రతికించాలంటే మందులకోసం వేల రూపాయలు కావాలి. మరి నేనేం చేయాలి?''

ఆమెకేసి దిగ్భ్రాంతిగా చూసాడు.

ఆమె ఔన్నత్యం ముందు తనో అల్పుడిలా కనబడ్డాడు.

అనవసరమైన ప్రస్తావన తెచ్చి ఆమె మనసు నొప్పించినందుకు బాధపడ్డాడు.

మోహినిలాంటి సౌందర్యం వెనుక ఇంతటి దయనీయమైన కథ వుందని తెలిసేటప్పటికి అతడి నోటివెంట మాట రాలేదు.

''అయాం సారీ! వస్తాను'' గబగబా బయటకు అడుగులేసాడు దివాకరం.

★